RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 240 ఆదివారం, సెప్టెంబర్ 13, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

## 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే

# తెలంగాణ లక్ష్యం

- హైదరాబాద్ లో వికేంద్రీకృత నగర పాలనను అందుబాటులోకి తెస్తున్నామన్న శ్రీధర్ బాబు
- దీని కోసమే క్యూర్ యాక్ట్ 2026ను రూపొందించామని వెల్లడి
- హైదరాబాద్ ప్రపంచ స్థాయి మెట్రోపాలిటన్ సిటీగా ఎదిగిందన్న మంత్రి



**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో రాబోయే 20 నుంచి 30 ఏళ్ల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వికేంద్రీకృత నగర పాలనను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇందుకోసమే ప్రత్యేకంగా 'క్యూర్ యాక్ట్- 2026' శాసనాన్ని రూపొందించినట్లు శాసనసభలో ఆయన వెల్లడించారు. నగర పరిపాలనను మరింత వేగవంతంగా, పారదర్శకంగా, ప్రజా సమన్వయంతో ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తీర్చిదిద్దడమే ఈ కొత్త చట్టం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ విజన్‌లో భాగంగా 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చాటిచెప్పారు. చార్మినార్ నుంచి హైటెక్ సిటీ వరకు, మూసీ తీరం నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు ప్రపంచ స్థాయి మెట్రోపాలిటన్ నగరంగా హైదరాబాద్ ఎదిగిందని మంత్రి కొనియాడారు. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (+జజ) ప్రధాన కేంద్రంగా మారిన హైదరాబాద్... రాష్ట్ర ఆర్థిక రంగానికి ప్రధాన గ్రోత్ ఇంజన్ అని గుర్తుచేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్‌డీపీ 10.7 శాతం వృద్ధితో రూ.17.82 లక్షల కోట్లకు చేరిందని... ఇందులో క్యూర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలే సింహభాగం భాగస్వామ్యం వహిస్తున్నాయని ఆర్థిక గణాంకాలతో వివరించారు.ప్రస్తుతం నగరం ఔటర్ రింగ్ రోడ్డు వరకు వేగంగా విస్తరించిన నేపథ్యంలో మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఓఆర్ఆర్ పరిధికి ప్రత్యేక కార్యనిర్వాహక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి, ప్రజా రవాణా, ట్రాఫిక్ నివారణ, చెత్త నిర్వహణ, వరదల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక శాఖలను ఒకే గొడుగు కిందకు తెచ్చి నగరపాలనను అంతర్జాతీయ ప్రమాణాలకు చేర్చడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

## కేసీఆర్ హయాంలోని భూ అక్రమాలను

# అసెంబ్లీ ముందు ఉంచుతాం



**హైదరాబాద్, సెప్టెంబర్ 12 :**కేసీఆర్ హయాంలో తెలంగాణలో పేదలకు అందాల్సిన ఆస్తుల పై కన్నేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. ఆ భూములను కొల్లగొట్టేందుకు మాస్టర్ స్కెచ్ వేశారని పేర్కొన్నారు. 22ఏ సంబంధిత భూముల సమస్యలపై అసెంబ్లీలో లఘు చర్చను మంత్రి పొంగులేటి ప్రారం భించారు.ఆ మాస్టర్ స్కెచ్‌లో భాగమే ధరణిని తీసుకువచ్చారని ఆరోపించారు. ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా ధరణిని తీసుకొచ్చారని అన్నారు. నలుగురు వ్యక్తులు నాలుగు గోడల మధ్య అర్ధరాత్రి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ధరణి వచ్చాక పేదలు అనేక కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తెలంగాణ భూములను విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టారు..ధరణి నిర్వహణ కాంట్రాక్ట్‌ను కూడా తమకు అనుకూలమైన సంస్థకే ఇచ్చారని మంత్రి పొంగులేటి చెప్పారు. తెలంగాణ భూములను విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని ఆరోపించారు. తాకట్టు పెట్టిన భూములను మరో సంస్థకు బదిలీ చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ భూములను సొంత ఆస్తుల్లా ఇష్టానుసారంగా రిజిస్ట్రేషన్లు చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలోని అక్రమాలన్నింటినీ ఒక్కొక్కటిగా తాము సభ ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లో ఉన్న నాయకులు.. మాజీ మంత్రులు.. ఎమ్మెల్యేలు కూడా ధరణిపై మాట్లాడారని చెప్పారు.మంచి చేయాలని.. కానీ విషం చిమ్మే సంస్కృతి సరికాదని పేర్కొన్నారు.

## తెలంగాణ భవన్‌లో

# 'నమూనా అసెంబ్లీ'



**హైదరాబాద్:**కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీ విమర్శనాస్త్రాలు సంధించింది. తమ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో 'మాక్ అసెంబ్లీ' నిర్వహించారు. ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై, ప్రభుత్వ హామీల అమలుపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో వ్యంగ్యాస్త్రాలు విసిరారు.ఈ మాక్ అసెంబ్లీలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు స్పీకర్‌గా వ్యవహరించగా, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రి పాత్రను పోషించి రేవంత్ రెడ్డిని అనుకరిస్తూ మాట్లాడారు. ఇటీవల మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించిన అంశాన్ని ప్రస్తావిస్తూ, "కొండా సురేఖ కుమార్తె నా గురించి మాట్లాడినందుకే ఢిల్లీకి వెళ్లి, మూడు రోజులు ఉండి, ఆమెను (సురేఖను) అణచివేసి వచ్చాను. కేబినెట్ నుంచి తీసేయక ఏం చేయగలను?" అని వ్యంగ్యంగా వ్యాఖ్యానిం చారు.కాంగ్రెస్ ప్రకటించిన 100 రోజుల హామీలపైనా తలసాని చురకలంటించా రు. "100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పాం కానీ, ఏ 100 రోజుల్లో అని చెప్పామా? ఢిల్లీలో మాకూ కొన్ని ఇబ్బందులు ఉంటాయి కదా" అంటూ ఎద్దేవా చేశారు.

## లైంగిక వేధింపుల

# ఆరోపణలు

### 'ఢీ-10' డ్యాన్స్ షో విన్నర్ రాజు అరెస్ట్



తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన 'ఢీ-10' డ్యాన్స్ షో విజేత రాజును హైదరాబాద్ మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. లైంగిక వేధింపులకు పాల్పడటమే కాకుండా సినిమా అవకాశాలు ఇప్పిస్తానని చెప్పి మోసం చేశాడని ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది.వివరాల్లోకి వెళితే.. ఓ యువతి ఈ నెల 9న మియాపూర్ పోలీసులకు రాజుపై ఫిర్యాదు చేసింది. తనను లైంగికంగా వేధించాడని, సినీ రంగంలో అవకాశాల పేరుతో వంచించాడని ఫిర్యాదులో పేర్కొంది. దీని ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆరోపణలకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు లభించడంతో రాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## అన్ని సౌకర్యాలు అందిస్తాం, భక్తితో

# గణనాథుడిని పూజిద్దాం

- గణేశ్ మండప నిర్వాహకులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- అసెంబ్లీ ఆవరణలోని శాసన మండలి కాన్ఫరెన్స్ హాల్‌లో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు.



**హైదరాబాద్:** గణేశ్ ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్?లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ఆవరణలోని శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్‌లో హైదరాబాద్?లో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేశారు. గణేశ్ ఉత్సవాల పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత వహించాలని సూచించారు. ఇందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలన్నారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని అన్నారు. సమస్యలు ఏమున్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలని సూచించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంప్రదాయాన్ని పునరుద్ధరించామన్నారు. సమస్యలు తెలుసుకునేందుకు స్వయంగా తానే సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. మండపాలకు అతిథులను ఆహ్వానిస్తే నిర్వాహకులు ఆ వివరాలు స్థానిక కమిషనరేట్?కు అందించాలని సూచించారు. ఊహించని పరిణామాలు జరిగినపుడు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు ఆ సమాచారం ఉపయోగపడుతుందని ఆయన వివరించారు.

## కొండా సురేఖకు

# ఢిల్లీ నుంచి పిలుపు



**హైదరాబాద్**మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అయిన కొండా సురేఖ వ్యవహారంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఆమెకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఢిల్లీకి రావాల్సిందిగా పిలుపు అందింది. వెంటనే బయలుదేరి రావాలని పార్టీ పెద్దల నుంచి ఆమెకు సందేశం అందినట్లు తెలుస్తోంది. మంత్రివర్గం నుంచి తొలగించిన మరుసటి రోజే హైకమాండ్ రంగంలోకి దిగడం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతోంది.తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, కొండా సురేఖతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవించాలని, అధిష్ఠానం అండగా ఉంటుందని ఆమెకు హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సంభాషణ జరిగిన కొద్ది గంటల్లోనే ఢిల్లీ నుంచి పిలుపు రావడం గమనార్హం.మంత్రి పదవి కోల్పోయి అసంతృప్తితో ఉన్న కొండా సురేఖను బుజ్జగించేందుకే అధిష్ఠానం ఈ చర్యలు చేపట్టినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఆమెకు కేబినెట్ స్థాయి పదవిని అప్పగించే యోచనలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అధిష్ఠానం పిలుపు మేరకు కొండా సురేఖ ఢిల్లీ పర్యటన తర్వాత ఈ వ్యవహారంపైమరింతస్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ఒకప్పుడు 'బలహీనత' ఇప్పుడు

# 'వృద్ధి ఇంజిన్'

**న్యూ ఢిల్లీ :** ఒకప్పుడు 'బలహీనమైన బంధం'గా విమర్శలు ఎదుర్కొన్న భారత్, నేడు అదే కూటమికి 'వృద్ధి ఇంజిన్'గా మారింది. 2012లో ఢిల్లీలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరిగినప్పుడు, అసలు ఈ వర్ధమాన దేశాల కూటమిలో భారత్‌కు స్థానం ఉందా? అనే ప్రశ్నలు తలెత్తాయి. కానీ పద్నాలుగేళ్ల తర్వాత 2026లో విస్తరించిన కూట మికి భారత్ మరోసారి ఆతిథ్యం ఇస్తున్న వేళ, పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఇప్పుడు బ్రిక్స్ భవిష్యత్తును నిర్దేశించే కీలక శక్తిగా భారత్ అవతరించింది.2012 నాటి పరిస్థితులను పరిశీలిస్తే, భారత ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంది. 2012-13లో వృద్ధి రేటు 5 శాతం కంటే దిగువకు పడిపోయింది, ద్రవ్యోల్బణం ఆందోళనకర స్థాయిలో ఉంది, రూపాయి విలువపై తీవ్ర ఒత్తిడి నెలకొంది.




అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ 'స్టాండర్డ్ ఢ పూర్స్' అయితే, భారత్ తన 'ఇన్వెస్ట్‌మెంట్-గ్రేడ్' సార్వభౌమ రేటింగ్‌ను కోల్పోయే తొలి బ్రిక్ దేశంగా మారవచ్చని హెచ్చరించింది. 'బ్రిక్' అనే పదాన్ని సృష్టించిన ప్రముఖ ఆర్థికవేత్త జిమ్ ఓ'నీల్ సైతం, ఆ నాడు బ్రిక్ దేశాల్లో పెట్టుబడులకు భారత్ అత్యంత ఆకర్షణీయం కాని దేశంగా పేర్కొన్నారు. కొందరైతే భారత్ స్థానంలో ఇండోనేషియాను చేర్చాలనే వాదనలు కూడా వినిపించారు.

## ఆరోగ్య రంగంలో పెను మార్పులకు

# డబుల్ ఇంజిన్ సర్కారే కారణం



**అమరావతి :**రాష్ట్రంలో అత్యవసర వైద్యానికి మరింత బలం చేకూర్చేలా నేటి నుంచి క్రిటికల్ కేర్ యూనిట్లు అందుబాటులోకి వచ్చాయి. విజయవాడలో 249 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 9 క్రిటికల్ కేర్ యూనిట్లు, 12 సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు.అంతకుముందు ఉండవల్లిలోని సీఎం నివాసంలో ఇరువురు నేతలు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం విజయవాడ పాత ఆసుపత్రి వద్ద క్రిటికల్ కేర్ బ్లాక్‌ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. 9 సీసీ బ్లాకులు, 12 పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పేద, మధ్యతరగతి వర్గాలకు తగ్గనున్న ఖర్చు : ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "500 బెడ్లతో క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. పేద, మధ్యతరగతి వర్గాలకు గణనీయంగా ఖర్చు తగ్గుతుంది. రాష్ట్రంలో ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తాం. సంజీవని ప్రాజెక్టు గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్‌గా మారబోతోంది. ఆయుష్మాన్ భారత్ పథకంతో చాలామందికి ప్రయోజనం చేకూరుతుంది. నడ్డా నాయకత్వంలో ఆరోగ్య రంగంలో కొత్త ఆవిష్కరణలు వచ్చాయి. ఆరోగ్య రంగంలో పెను మార్పులకు డబుల్ ఇంజిన్ సర్కారే కారణం. అర్హులైన వారికి రూ.5 లక్షల ఆరోగ్య బీమా. 2047 నాటికి ప్రపంచంలోనే మన దేశం ప్రథమ స్థానంలో ఉండాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# పరిగిలో తీవ్ర ఉద్రిక్తత రోడ్డెక్కిన కాడ్లాపూర్ రైతులు

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై భగ్గుమన్న అన్నాదాతలు..
- ఎమ్మెల్యే వచ్చేదాకా కదిలేది లేదంటూ రోడ్డుపై బైఠాయింపు..
- బీజాపూర్ హైవేపై రెండు గంటల పాటు నిలిచిన రాకపోకలు
- ఖబర్దార్ ఎమ్మెల్యే.. ఇంకెన్నాళ్లు ఈ అబద్ధాలు?" అంటూ నినాదాలు





**పరిగి, సెప్టెంబర్ 13 ( తెలంగాణ డైలి న్యూస్ ):** రైతు ద్రోహి రైతులను గ్రామ ప్రజలను నమ్మించి మోసం చేసిన ఎమ్మెల్యే, మేము భూములు ఇవ్వకుండానే ఇచ్చినట్టు అసెంబ్లీలో మాట్లాడడం నీచమైన చర్య అంటూ మండిపడిన రైతులు, ?వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఇండస్ట్రియల్ పార్క్ భూముల కేటాయింపు అంశంపై అసెంబ్లీలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు స్థానిక రైతుల్లో తీవ్ర ఆగ్రహావేశాలకు దారితీశాయి. తాము ఎప్పుడూ భూములు ఇవ్వ లేదని, అసలు తమ అంగీకారమే లేకుండా భూములు లాక్కునే ప్రయత్నాలు జరుగుతుంటే, అసెంబ్లీలో మాత్రం రైతులు భూములు ఇచ్చారంటూ తప్పుదోవ పట్టించేలా మాట్లాడారంటూ.. పరిగి మండలం కాడ్లాపూర్, గ్రామ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శనివారం పరిగి పట్టణంలోని ప్రధాన బస్టాండ్ ఎదుట వందలాది మంది రైతులు, మహిళలు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వెంటనే ఇక్కడికి రావాలని, తాము భూములు ఎప్పుడు ఇచ్చామో బహిరంగంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనతో పరిగి - హైదరాబాద్, బీజాపూర్ జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఎంత నచ్చజెప్పినా, రైతులు మాత్రం తమ పట్టువీడలేదు. ఎమ్మెల్యే వచ్చే వరకు రోడ్డు దిగేది లేదంటూ స్పష్టం చేశారు.

**సర్పంచ్ పుల్లయ్య ఆవేదన**

ఈ నిరసన కార్యక్రమంలో కాడ్లాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ..ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో మా గ్రామాలకు వచ్చి మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా పలకరించారు. 'మీ బాగోగులు నేను చూసుకుంటాను, మీ జోలికి ఎవరినీ రానీయను' అని మాకు మాట ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మా నమ్మకాన్ని ఇంత మోసపూరితంగా వమ్ము చేస్తారని మేము కలలో కూడా అనుకోలేదు. మా భూములను బలవంతంగా లాక్కునే ప్రయత్నం చేస్తూ, అసెంబ్లీలో మాత్రం రైతులు భూములు స్వచ్ఛందంగా ఇచ్చారంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడుతన్నారు. మా పొట్ట కొట్టాలని చూస్తే రైతుల ఆగ్రహం ఏ విధంగా ఉంటుందో రాబోయే రోజుల్లో చూపిస్తాం" అని మండిపడ్డారు.

**మా భూములే మా ప్రాణాలు - ?మాజీ సర్పంచ్ జంగయ్య**

గ్రామ మాజీ సర్పంచ్ జంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. ఆయన మాట్లాడుతూ..మా భూములే మా ప్రాణాలు. తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూములను ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో కట్టబెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోం. అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే గారు పచ్చి అబద్ధాలు మాట్లాడడం సిగ్గుచేటు. మేము భూములు ఇచ్చామని ఆయన నిరూపించాలి, లేదంటే మా క్షమాపణ చెప్పాలి. రైతుల కష్టాలను పట్టించుకోకుండా అబద్ధాలతో కాలం వెళ్లదీయాలని చూస్తే పరిగి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతాం" అని హెచ్చరించారు.

**భూములు లాక్కుంటే మేము ఎలా బతకాలి..- రైతు జంగయ్య**

దర్శనం గ్రామానికి చెందిన రైతు జంగయ్య ఆందోళనలో మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ...మా భూములు లాక్కుంటే మేము ఎక్కడ బతకాలి? మాకు వ్యవసాయం తప్ప వేరే ఉపాధి తెలియదు. ఎన్నికల ముందు మా కాళ్లకు దండం పెట్టిన నాయకులు, ఇప్పుడు మా పొలాలను గుంజుకోవడానికి కుట్రలు పన్నుతున్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు చెప్పి రాష్ట్ర ప్రజలను, ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తున్నారు. వెంటనే ఆయన ఇక్కడికి వచ్చి మేము ఎప్పుడు భూములు ఇచ్చామో నిరూపించాలి. లేకపోతే మా ఆందోళనను మరింత ఉధృతం చేస్తాం" అని స్పష్టం చేశారు.

**ఎమ్మెల్యే కి మా కన్నీళ్లు కనిపించడం లేదా.. మహిళా రైతులు..**

ఈ నిరసనలో పాల్గొన్న మహిళా రైతులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళలు మాట్లాడుతూ...ఓట్ల కోసం వచ్చినప్పుడు అక్కా చెల్లెళ్లు అని పిలిచారు, ఇప్పుడు మా పొట్ట కొట్టి మా బతుకులను రోడ్డున పడేస్తున్నారు. మా భూములను తీసుకుంటే మా పిల్లలకు ఏం తినిపించాలి ఎమ్మెల్యే కి మా కన్నీళ్లు కనిపించడం లేదా అసెంబ్లీలో అబద్ధాలు చెప్పి మా కడుపు కొట్టాలని చూస్తున్న ఎమ్మెల్యే పదవిలో ఉండేందుకు అర్హుడు కాడు. మా భూములు మాకే దక్కే వరకు ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదు. ఎంతమంది పోలీసులను పెట్టినా మా పోరాటం ఆగదు" అంటూ తీవ్రంగా విమర్శించారు.

**పోలీసుల జోక్యం..** పరిస్థితి చేయి దాటడంతో పోలీసులు భారీగా మోహరించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి, ఆందోళనకారులను రోడ్డుపై నుంచి పంపించడానికి పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. అయితే, రైతులు మాత్రం తాము ఎటువంటి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేది లేదని, ఎమ్మెల్యే వచ్చి సమాధానం చెప్పే వరకు నిరాహార దీక్ష కొనసాగిస్తామని తేల్చి చెప్పారు.

# రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి నిరసన

- నగర్‌ను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్.
- శంకర సముద్ర రిజర్వాయర్ త్వరగా పూర్తి చేయాలి..
- వ్యవసాయానికి 12 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి
- కొత్తకోట నిరసన కార్యక్రమంలో ఎంపీ డీకే అరుణ



**దేవరకద్ర, సెప్టెంబర్ 13 ( తెలంగాణ డైలి న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై రైతుల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ, కొండ ప్రశాంత్ రెడ్డి, శనివారం కొత్తకోట పట్టణ కేంద్రంలో జరిగిన రైతుల నిరసన కార్యక్రమంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి డీకే అరుణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డోకూరు పవన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర నియోజక వర్గం బీజేపీ ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్ఐఓ ప్రభావం వల్ల మహబూబ్ నగర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, వ్యవసాయానికి నిరంతరంగా 12 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, పశువులకు దాన కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శంకర సముద్ర రిజర్వాయర్ ను త్వరితగతిన పూర్తి చేసి పంట పొలాలకు నీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జాతీయ కిషన్ మోర్చా సభ్యులు గాలి మధుసుదన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నారాయణ, లోక్ నాథ్ రెడ్డి, పద్మజ రెడ్డి, భారత్ భూషణ్, శ్రీనివాస్ రెడ్డి, అనుగ్నరెడ్డి, బలరాం రెడ్డి, రాజశేఖర్, రామకృష్ణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, రమేష్, శ్రీనివాసులు, మల్లేష్, సురేందర్ రెడ్డి, సాయి, మాధవ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రమేష్, గాయత్రి సత్యం సాగర్ తో పాటు వనపర్తి, మహబూబ్ నగర్, నారాయణపేట,

# మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

**పరిగి, సెప్టెంబర్ 13 ( తెలంగాణ డైలి న్యూస్ ):** రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని శనివారం పూడూరు మాజీ జెడ్పీటీసీ మేఘామాల ప్రభాకర్ గుప్తా ఆధ్వర్యంలో పరిగి పట్టణంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, పలువురికి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహేష్ రెడ్డి పేర్కొన్నారు. రసాయన విగ్రహాల వల్ల ప్రకృతికి, జలవనరులకు కలుగుతున్న ముప్పును దృష్టిలో ఉంచుకుని, రానున్న వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలనే ప్రతిష్ఠించాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని రక్షించుకుంటూనే మన సాంప్రదాయ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని మట్టి విగ్రహాలను స్వీకరించారు. ముందస్తుగా పరిగి నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రోజూ మనకు ఎంత మొత్తంలో ఫైబర్ అవసరం ఏయే ఆహారాలను తీసుకోవాలి

రోజువారీ ఆహారంలో తగినంత పీచుపదార్థం తీసుకోవడం జీర్ణక్రియను మెరుగుపరచడంతోపాటు మలబద్ధకాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే మధుమేహం, గుండె జబ్బులు, కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పును తగ్గించడంలోనూ పీచుపదార్థం కీలక పాత్ర పోషిస్తుంది. అయితే రోజువారీ ఆహారంలో అవసరమైన స్థాయిలో పీచుపదార్థాన్ని చేర్చుకోవడం చాలామందికి కష్టంగా మారుతోంది. రోజువారీ జీవితంలో పనులు, ఇతర బాధ్యతల కారణంగా శరీరానికి అవసరమైన పోషకాలను పూర్తి స్థాయిలో తీసుకోవడం చాలాసార్లు సాధ్యం కాదు. ప్రొటీన్లు తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లతోపాటు ఆహారంలో తగినంత పీచుపదార్థం ఉండేలా చూసుకోవడం కూడా ముఖ్యమే. రోజుకు సుమారు 35 గ్రాముల పీచుపదార్థాన్ని తీసుకోవడం ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఇది ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగించడంతోపాటు జీర్ణక్రియను మెరుగుపరచి, బరువు తగ్గే ప్రయత్నాలకు కూడా సహాయపడుతుంది.

**యాపిల్, బఠానీలు..**

మన ఇళ్లలో సాధారణంగా లభించే పలు ఆహార పదార్థాల ద్వారా పీచుపదార్థాన్ని సులభంగా తీసుకోవచ్చు. ఉదాహరణకు ఒక యాపిల్‌లో సుమారు నాలుగు గ్రాముల పీచుపదార్థం ఉంటుంది. అర కప్పు ఉడికించిన బఠానీలలో సుమారు ఐదు గ్రాముల పీచుపదార్థం లభిస్తుంది. ప్రధాన భోజనంలో రాజ్మా వంటి పప్పుధాన్యాలను చేర్చుకోవడం ద్వారా పీచుపదార్థం తీసుకునే పరిమాణం పెరుగుతుంది. అలాగే బఠానీలు వంటి పీచుపదార్థం అధికంగా ఉండే ఆకుకూరలు, కూరగాయలను భోజనంలో భాగం చేసుకోవడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది. రోజువారీ పీచుపదార్థం లక్ష్యాన్ని చేరుకోవడానికి అల్పాహారం లేదా మధ్యాహ్నపు తినుబండారాల విషయంలోనూ చిన్న మార్పులు చేయవచ్చు. సాధారణంగా తీసుకునే శుద్ధి చేసిన లేదా ప్యాకెట్‌లో లభించే తినుబండారాలకు బదులుగా యాపిల్, జామ



వంటి పండ్లను ఎంచుకోవాలి. ఇవి పీచుపదార్థాన్ని అందించడంతో పాటు తీపి పదార్థాలపై కలిగే కోరికను కూడా కొంతవరకు తగ్గించడంలో సహాయపడతాయి. అవిసె గింజలు..

అవిసె గింజలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం మరో సులభమైన మార్గం. ప్రతిరోజూ పెరుగు లేదా ఇతర ఆహార పదార్థాల్లో రెండు టేబుల్‌స్పూన్ల అవిసె గింజలను కలుపుకోవడం ద్వారా ఆహారానికి అదనపు పోషక విలువను అందించవచ్చు. పీచుపదార్థం అధికంగా ఉండే ఆహారం మలబద్ధకాన్ని తగ్గించడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడడం ద్వారా మధుమేహం ముప్పును తగ్గించవచ్చు. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలోనూ ఇది ఉపయోగపడుతుంది. కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పు తగ్గించడంలో కూడా అధిక పీచుపదార్థం ఉన్న ఆహారం ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొంటున్నారు. అలాగే రక్తంలో తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ లేదా చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలోనూ పీచుపదార్థం సహాయపడుతుంది. పండ్లు, కూరగాయలు, బఠానీలు, పప్పుధాన్యాలు, గింజలు, విత్తనాలు, బార్లీ, బల్గర్, బ్రౌన్ రైస్ వంటి సంపూర్ణ ధాన్యాల్లో పీచుపదార్థం సమృద్ధిగా ఉంటుంది. దీనికి భిన్నంగా శుద్ధి చేసిన లేదా అధికంగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల్లో సాధారణంగా పీచుపదార్థం తక్కువగా ఉంటుంది. అందువల్ల రోజువారీ ఆహారంలో సహజంగా లభించే పీచుపదార్థం అధికంగా ఉన్న పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# అభివృద్ధిని గాలికొదిలేసి.. ప్రచారాలకే పరిమితం

- గుంతలమయంగా రోడ్లు.. ఆసుపత్రులపాలవుతున్న సామాన్యులు
- నత్తనడకన రోడ్డు పనులు.. బలవుతున్న ప్రాణాలు..
- కేంద్ర నిధులను తమవిగా చెప్పుకుంటున్న వైనం..
- బిజెపి మన్నికి బాత్ జిల్లా కో కన్వీనర్ కన్నయొళ్ల రాజు



**పరిగి, సెప్టెంబర్ 13 ( తెలంగాణ డైలి న్యూస్ ):** నియోజకవర్గంలో ఎక్కడ చూసినా రోడ్లు పూర్తిగా శిథిలమై గుంతల మయంగా మారాయి. పాలకుల నిర్లక్ష్యంతో ప్రతిరోజూ ఎక్కడో చోట రోడ్డు ప్రమాదాలు జరిగి సామాన్య కుటుంబాలు ఆసుపత్రుల పాలవుతున్నాయి. ?కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చి ఇన్ని రోజులైతున్నా, నియోజకవర్గంలో ఏ ఒక్క అభివృద్ధి పనీ జరిగిన దాఖలాలు లేవని భారతీయ జనతా పార్టీ మన్నికి బాత్ వికారాబాద్ జిల్లా కో కన్వీనర్ కన్నయొళ్ల రాజు మండిపడ్డారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ

పరిగి నియోజకవర్గంలో కేవలం ప్రచారాలు, ఆర్భాటపు ప్రారంభోత్సవాలు తప్ప ఆచరణలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా కో కన్వీనర్ కన్నయొళ్ల రాజు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా నియోజకవర్గంలో ఏ ఒక్క అభివృద్ధి పనీ జరిగిన దాఖలాలు లేవని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ స్థానిక

**ఎమ్మెల్యే తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.**

గుంతలమయంగా రోడ్లు.. ఆసుపత్రులపాలవుతున్న సామాన్యులు:

నియోజకవర్గంలో ఎక్కడ చూసినా రోడ్లు పూర్తిగా శిథిలమై గుంతలమయంగా మారాయని కన్నయొళ్ల రాజు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల మరమ్మత్తులను గాలికొదలడంతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని అన్నారు. ప్రతిరోజు ఎక్కడో చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూ సామాన్య కుటుంబాలు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రుల పాలవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా పాలకులకు చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు.

**కేంద్ర నిధులను తమవిగా చెప్పుకుంటున్న వైనం**

కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మాణం జరుగుతున్న బీజాపూర్ హైవే ప్రాంతానికి వెళ్లి, అది తామే నిర్మిస్తున్నామంటూ ఎమ్మెల్యే తప్పుడు ప్రచారాలు చేసుకుంటున్నారని రాజు ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో జరిగే పనులకు రంగులు మార్చి తమ గొప్పగా చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా చేసిందేమీ లేకపోయినా, కేంద్ర పథకాలను తమ ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.

**నత్తనడకన ఫోర్-లైన్ రోడ్డు పనులు..**

ముఖ్యమంత్రి సొంత ప్రయోజనాల కోసం చేపట్టిన పరిగి టూ లాల్‌పాడు మరియు పరిగి టూ వికారాబాద్ ఫోర్-లైన్ రోడ్డు పనులు అత్యంత మందకొడిగా సాగుతున్నాయని కన్నయొళ్ల రాజు విమర్శించారు. పనులు నత్తనడకన సాగుతుండటం వల్ల ఇప్పటికే రోడ్డు ప్రమాదాల బారపడి అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు క్షతగాత్రులై రోగాలపాలయ్యారని పేర్కొన్నారు. ఇదంతా పూర్తిగా పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి వల్లే జరుగుతోందని ఆయన ఆరోపించారు.

**కొడంగల్ లో అభివృద్ధి.. పరిగిలో ప్రచారాలు..**

పక్కనే ఉన్న కోడంగల్ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, పరిగి నియోజకవర్గం మాత్రం ఎందుకు వెనుకబడి పోయిందని ఆయన ప్రశ్నించారు. కోట్లకు కోట్లు నిధులు తెస్తున్నానని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే, ఆ నిధులను ఎక్కడ ఖర్చు పెట్టారో నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా ప్రచారాలు మానుకుని క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ప్రజల ఆగ్రహాన్ని మూట గట్టుకోవాల్సి వస్తుందని కన్నయొళ్ల రాజు హెచ్చరించారు.

# మళ్లీ మొదలైన కరెంట్ కష్టాలు.. ఎండిపోతున్న పంట పొలాలు

- ప్రభుత్వ నిర్లక్ష్యమా.. అధికారుల నిర్లక్ష్యమా
- పాత రోజులు గుర్తు చేస్తుందని మండిపడ్డ పోమాల అనంతయ్య



**కుల్కచర్ల, సెప్టెంబర్ 13 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** తెలంగాణలో ఇరవై నాలుగు గంటల నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామని అధికార కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలో కంటి రెప్పపాటులో కరెంట్ పోవడం, రావడం నిత్యకృత్యంగా మారింది. ఈ అస్తవ్యస్త విద్యుత్ సరఫరాపై కుల్కచర్ల మండల బీఆర్ఎస్ నాయకులు పోమాల అనంతయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనంతయ్య, మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యమో లేక విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమో తెలియదు కానీ, ప్రస్తుతం కుల్కచర్ల మండలంలో నెలకొన్న కరెంట్ కోతలతో ప్రజలు, వ్యాపారులు, రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక అన్నదాతలు ఇప్పటికే ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మరోవైపు నిత్యం విద్యుత్ కోతలు తోడవ్వడంతో బోర్లు నడవక పంట పొలాలు ఎండిపోయే ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది. కష్టపడి సాగు చేసుకుంటున్న పంటలు కళ్ల ముందే ఎండిపోతుంటే రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలు విద్యుత్ సరఫరా ఎందుకు నిలిచిపోతుందని స్థానిక మండల అధికారులను ప్రశ్నిస్తే వారు సరైన సమాధానం చెప్పడం లేదు. ఒక జంక్షన్ అధికారులకు ఫోన్ చేస్తే మా తప్పు కాదని వేరే జంక్షన్ వలదని చెబుతున్నారు. అక్కడకు ఫోన్ చేస్తే వేరే వారిపై నెపం నెట్టూతూ అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. ఇలా ఒకరిపై ఒకరు తప్పును నెట్టుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారే తప్ప సమస్యను మాత్రం పరిష్కరించడం లేదు. కుల్కచర్ల మండలంలో ఒక్కో రోజు వందల సంఖ్యలో విద్యుత్ అంతరాయాలు కలుగుతున్నాయి. విద్యుత్ లేకపోవడంతో చిన్న వ్యాపారాలు దెబ్బతింటున్నాయి. చంటి పిల్లలు, వృద్ధులు తీవ్రమైన ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ఇప్పటికైనా స్థానిక పాలకులు, విద్యుత్ శాఖ అధికారులు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అనంతయ్య డిమాండ్ చేశారు. వెంటనే కుల్కచర్ల మండలంలో నిరంతర విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రైతులు ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన గట్టిగా హెచ్చరించారు.

## వర్షం కురిసే రైతన్న మురిసే
### సోయాబీన్ పత్తి పంటలకు ఊరట



**కుభీర్:** గత నెల రోజులుగా వర్షం కోసం ఎదురుచూస్తున్న కుభీర్ మండల రైతన్నలకు శనివారం కురిసిన వర్షం ఎంతో ఊరట నిచ్చింది. శనివారం మధ్యాహ్నం నుంచి మండలంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుండడంతో రైతుల మోముల్లో ఆనందం వెల్లివిరిసింది. వరుణుడు కరుణించడంతో ఎండిపోతున్న పంటలకు ప్రాణం వచ్చినట్లైందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
గత నెల రోజులుగా మండలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ముఖ్యంగా సోయాబీన్ , పతి ) అందకపోతే దిగుబడులు తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా పత్తి పంటకు కూడా ప్రస్తుత వర్షం ఎంతో అవసరమని రైతులు చెబుతున్నారు.వర్షాలు లేక నేలలో తేమ తగ్గిపోవడంతో పంటలు వాడిపోతున్న పరిస్థితి నెలకొంది. కొందరు రైతులు బోరు బావుల ద్వారా పంటలను కాపాడుకునేందుకు ప్రయత్నించినప్పటికీ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, నీటి కొరత వంటి సమస్యలు ఎదుర్కొన్నారు. ఈ తరుణంలో శనివారం మధ్యాహ్నం నుంచి వర్షం ప్రారంభం కావడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి.
వర్షపు నీటితో పొలాల్లో తేమ పెరిగి పంటలకు ప్రయోజనం చేకూరుతుందని రైతులు భావిస్తున్నారు. మరికొన్ని రోజులు ఇదే విధంగా వర్షాలు కొనసాగితే సోయాబీన్, పత్తి పంటలకు మరింత మేలు జరుగుతుందని అన్నారు.
వర్షం కోసం ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్న రైతన్నలకు శనివారం కురిసిన వాన కాస్త ఉపశమనం కలిగించింది.

## అప్రకటిత విద్యుత్ కోతలపై రైతుల ధర్నా
# సబ్‌స్టేషన్ ముట్టడి



**మహబూబ్ నగర్ :** అప్రకటిత విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆరోపిస్తూ వనపర్తి మండలం నాచహల్లి క్రిష్ణగిరి, పెద్దగూడెం తండా, సవాయిగూడెం గ్రామాలకు చెందిన రైతులు శనివారం సబ్‌స్టేషన్ సమీపంలో ఆందోళనకు ( దిగారు. వనపర్తి--పెబ్బేరు ప్రధాన రహ దారిపై బైఠాయించి విద్యుత్ శాఖకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ అక్కడికి చేరుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. అయితే డీఈతో మాట్లాడించాలని రైతులు పట్టుబట్టారు. రైతులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రైతులకు 13 గంటల పాటు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోందని, అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. . కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసినందుకు రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనలో రైతులతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కే మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షులు రఘువరన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ధర్మనాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ దేగ మహేష్ రెడ్డి, నాయకులు రవి ప్రకాష్ రెడ్డి, నారాయణ నాయక్, శంకర్ నాయక్, టికె నాయక్, సర్పంచ్ పద్మ వెంకటయ్య, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, మహేష్, అంజి, రూప్ల నాయక్, గోవిందు నాయక్,శివ,ఆనంద్, తులసి రామకృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు .

# అసెంబ్లీ సాక్షిగా పరిగి ఎమ్మెల్యేవి పచ్చి అబద్ధాలు

- భూములు ఇచ్చారనడం అవాస్తవం
- ఎమ్మెల్యే అబద్ధపు ప్రచారాలు మానుకుంటే మంచిది..
- బీఆర్ఎస్ నాయకులు పరిగి 10వ వార్డు కౌన్సిలర్ బి. రవికుమార్



**పరిగి, సెప్టెంబర్ ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ?వికారాబాద్ జిల్లా పరిగి నియోజ కవర్గంలో రోజురోజుకూ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. స్థానిక ప్రజా సమస్యలపై అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. తాజాగా పరిగి మండలానికి చెందిన కాడ్లాపూర్ రాపోలు గ్రామాల రైతుల అంశం తెరపైకి వచ్చింది. ఈ రెండు గ్రామాల పరిధిలో ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలని తలపెట్టిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటును స్థానిక రైతులు మొదటి నుండి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తమకు జీవనాధారమైన వ్యవసాయ భూట్లను పరిశ్రమల కోసం ఇచ్చేది లేదంటూ వారు నిరసనలు తెలుపుతున్నారు. ఇండస్ట్రియల్ పార్కు వద్దంటూ రైతులు గత కొంతకాలంగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. ఒకవైపు రైతులు తమ భూములు ఇవ్వబోమని రోడ్డెక్కి పోరాడుతుంటే, మరో వైపు చిత్రమైన పరిస్థితి నెలకొంది. నిండు అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్థానిక పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఒక ప్రకటన చేశారు. పరిగి ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు రైతులు స్వచ్ఛందంగా అంగీకరించారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, పరిశ్రమల కోసం రైతులు తమ వ్యవసాయ పొలాలను ఇవ్వడానికి ముందుకొచ్చారని అసెంబ్లీలో తెలిపారు. ఎమ్మెల్యే చేసిన ఈ ప్రకటన ఇప్పు డు పరిగి రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. అసెంబ్లీలో ఎమ్మెల్యే చెప్పిన మాటలు పూర్తిగా పచ్చి అబద్ధాలంటూ బీఆర్ఎస్ నాయకులు పరిగి 10వ వార్డు కౌన్సిలర్ బి. రవికుమార్ మీడియా ముఖంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ?రైతులు భూములే ఇవ్వకపోయినా, ఇచ్చారంటూ అసెంబ్లీలో అబద్ధాలు చెప్పడం ఒక్క పరిగి ఎమ్మెల్యేకే చెల్లుతుందని ఎద్దేవా చేశారు. ?పొద్దున్న లేచినప్పటి నుండి అబద్ధాలు చెప్పడమే ఎమ్మెల్యే దినచర్యగా మారిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. రైతుల పొట్ట కొట్టేలా వ్యవహరిస్తూ, వారిపై వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి అసెంబ్లీని వేదికగా చేసుకున్నారని ఆరోపించారు.గ్రామాల్లో రైతులు ఆందోళన చేస్తుంటే, ఇక్కడ సభలో మాత్రం రైతులు ఒప్పుకున్నారనడం ఎంతవరకు సమంజసమని ఆయన నిలదీశారు.ఎమ్మెల్యే చేస్తున్న ఈ అబద్ధపు ప్రచారాన్ని రైతులు, ప్రజలు ఎవరూ నమ్మే స్థితిలో లేరని రవికుమార్ స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధి అయి ఉండి ప్రజల ఇబ్బతులను గాలికొదిలేసి, తప్పుడు ప్రకటనలు చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తన అబద్ధపు మాటలను మానుకుని, రైతుల పక్షాన నిల వాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక వేళ ఇండస్ట్రియల్ పార్కు పేరుతో రైతుల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ?రైతులందరితో కలిసి బీఆర్ఎస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని రవికుమార్ హెచ్చరించారు.

## రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు వర్షాలు
### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



రాష్ట్రంలో వర్షాలు కొనసాగుతున్నాయని, ఇప్పట్లో ఈ వర్షాలు తగ్గే సూచనలు కనిపించడం లేదని, రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ హెచ్చరికలు జారీచేసింది. ముఖ్యంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.
నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయని వాతావరణ కేంద్రం తెలిపింది. వీటితోపాటు నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నది. హైదరాబాద్ నగరంలోనూ మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నాయని తెలిపింది. వర్షాల నేపథ్యంలో ఉష్ణోగ్రతలు తగ్గడం, గాలిలో తేమ శాతం పెరగడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రజారోగ్య శాఖ హెచ్చరించింది.ప్రధానంగా దోమలు, కలుషిత నీరు, గాలి ద్వారా వ్యాపించే అంటు వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. దోమతెరలు వాడటం, నివాస పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడటం, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగడం వంటి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరింది. ఎవరికైనా ఫ్లూ లక్షణాలు కనిపిస్తే జాప్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని అధికారులు స్పష్టం చేశారు.

## రైతులకు ఇచ్చిన
# మాట తప్పిన ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే అబద్ధాలపై భగ్గుమన్న టి ఆర్ పి జిల్లా అధ్యక్షులు గౌస్ పాషా



**పరిగి, సెప్టెంబర్ 13 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** కాడ్లాపూర్ రైతులు ఇండస్ట్రియల్ పార్కుకు భూములు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పడం పూర్తి అబద్ధం వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతుల భూములను బలవంతంగా లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం. భూసేకరణను వ్యతిరేకిస్తూ కాడ్లాపూర్ గ్రామస్తులు స్వయంగా దీక్షలకు దిగిన వైనం. కేవలం అసైన్డ్ భూములే తీసుకుంటామని హామీ ఇచ్చి, ఇప్పుడు అసెంబ్లీలో అందరూ అంగీకరించినట్లు చెప్పడం సిగ్గుచేటని టి ఆర్ పి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పరిగి ఇంచార్జ్ గౌస్ పాషా మండిపడ్డారు. ఈ సందర్భంగా గౌస్ పాషా మాట్లాడుతూ.. ?వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు అంశం ప్రస్తుతం తీవ్ర రాజకీయ సామాజిక దుమారాన్ని రేపుతోంది. రైతులు తమ భూములు ఇచ్చేందుకు ససేమిరా ఒప్పుకోకపోయినా, అసెంబ్లీ వేదికగా రైతులు స్వచ్ఛందంగా భూములు ఇస్తున్నారంటూ పరిగి ఎమ్మెల్యే అబద్ధాలు చెప్పడం అత్యంత సిగ్గుచేటని గౌస్ పాషా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వ్యవసాయాన్నే నమ్ముకుని జీవనం సాగిస్తున్న అన్నదాతల పొట్ట కొట్టి, వారి కడుపు కొట్టేలా భూములు లాక్కునేందుకు ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న కుట్రలను ఆయన తీవ్రంగా ఖండించారు. పరిగి మండలం కాడ్లాపూర్ గ్రామంలో రైతులకు కొంత అసైన్డ్ భూమితో పాటు మరికొంత పట్టా భూమి కూడా ఉంది. అయితే ప్రభుత్వం ప్రతిపాదించిన ఇండస్ట్రియల్ పార్కు కోసం అధికారులు ఈ అసైన్డ్ భూములతో పాటు రైతుల జీవనాధారమైన పట్టా భూములను కూడా లాక్కునే ప్రయత్నం చేశారు. ఈ అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ కాడ్లాపూర్ గ్రామస్తులు మరియు రైతులు తీవ్ర ఆందోళనలు చేపట్టి, ఏకంగా ఆమరణ నిరాహార దీక్షలకు కూడా కూర్చున్నారు. రైతుల ఆందోళన ఉధృతం కావడంతో, స్వయంగా రంగంలోకి దిగిన పరిగి ఎమ్మెల్యే ఆ సమయంలో జోక్యం చేసుకున్నారు. పట్టా భూములు ఏవీ తాము తీసుకోమని, కేవలం ప్రభుత్వానికి సంబంధించిన అసైన్డ్ భూములు మాత్రమే తీసుకుంటామని ఆ గ్రామ రైతులకు స్పష్టమైన హామీ ఇచ్చారు. కానీ, క్షేత్రస్థాయిలో రైతులకు ఒక మాట చెప్పి, తీరా శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో మాత్రం కాడ్లాపూర్ రైతులు ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ఎలాంటి వ్యతిరేకత లేకుండా భూములు ఇచ్చేందుకు పూర్తిగా ఒప్పుకున్నా రని సభలో తప్పుడు ప్రకటన చేయడం ఎంతవరకు సమంజసమని గౌస్ పాషా నిలదీశారు. ప్రజలను, ప్రభుత్వాన్ని, అసెంబ్లీని తప్పుదోవ పట్టించేలా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల హక్కులను కాలరాసే ఏ ప్రయత్నాన్ని కూడా బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, కాడ్లాపూర్ రైతులకు పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని గౌస్ పాషా స్పష్టం చేశారు. ఇచ్చిన మాట తప్పి, మోసపూరిత విధానాలతో రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఎమ్మెల్యే వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు.

# మిడ్జిల్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్



- బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు..
- పార్టీ కండువక అప్పి పార్టీలోకి ఆహ్వానించడం మాజీ మంత్రి

**మిడ్జిల్, సెప్టెంబర్ 13 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న వేళ, మిడ్జిల్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అధికార పార్టీ వైఫల్యాలపై ప్రజల్లో వ్యతిరేక్త పెరుగుతుండటంతో పాటు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనలోని సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు నాయకులు గులాబీ కండువా కప్పుకున్నారు. ?మిడ్జిల్ మండల పరిధిలోని బైరంపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ విధానాలతో విసిగిపోయిన నాయకులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. బైరంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు బండారు పెద్ద ఎల్లయ్య, లకుమల నరేష్, కోర్నె శ్రీశైలం, గొడుగు వెంకటేష్, పోలె శివ తదితరులు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి స్వయంగా వీరందరికీ గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని, అందరం కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ?రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.?కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను ప్రజలు ఇప్పటికీ గుర్తుచేసుకుంటున్నారని తెలిపారు.కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యమవుతోందని, ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

?బైరంపల్లి గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు ప్రారంభ మవ్వడం శుభపరిణామమని, రాబోయే రోజు ల్లో మిడ్జిల్ మండలంలో పార్టీ మరింత బలప డుతుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వారి సంక్షేమానికి ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపాల్ ముదిరాజ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ కాడయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటయ్య ముదిరాజ్, వెంకటయ్య గౌడ్, యాదయ్య గౌడ్, మల్లేష్, కృష్ణ ప్రసాద్, నారాయణ, భాగం రాములు, పరశురాములు, స్థానిక బీఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## మావోయిస్టు సభ్యురాలి కోసం 'ఇంటెలిజెన్స్' ఆరా



**అక్కన్నపేట(మెదక్):** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన మావోయిస్టు దండకారణ్య సభ్యురాలు కాశబోయిన స్వరూప గురించి హైదరాబాద్ నుంచి వచ్చిన ఇంటలిజెన్స్ అధికారులు ఆరా తీశారు. స్వరూప బంధువులు, గ్రామస్థులను కలిసి ఆమె ఎప్పుడు పార్టీలోకి వెళ్లింది..? వెళ్లినప్పుడు నుంచి ఎప్పుడైనా ఎవరితోనైనా మాట్లాడిందా..? గ్రామానికి వచ్చి కుటుంబ సభ్యులను కలిసిందా..? ఆమె గురించి ఇంకేమైనా సమాచారం మీకు తెలుసా..?బ్రతికి ఉందో.. మృతి చెందిందో అనే వివరాలను సేకరించారు. ఆమెకు చెందిన కూలిపోయిన ఇంటిని పరిశీలించారు. స్వరూప చిన్నతనంలోనే తల్లిదండ్రులు మరణించడంతో నానమ్మ,తాత దగ్గర పెరిగింది. నానమ్మ, తాత చనిపోగా ఆమె చెల్లి మాత్రమే ఉందని వివరాలను తెలుసుకున్నారు.అలాగే స్వరూప చదువుకున్న పాఠశాలలో ఆమెకు సంబంధించిన ఫోటోలు దొరుకుతాయేమోనని రికార్డులను వెతికారు. ఆమెకు సంబంధించిన వివరాలు దొరకకపోవడంతో తిరిగి వెళ్లిపోయారు. స్వరూప కేసు క్లోజ్ చేసేందుకే వారు వచ్చారని, దండకారణ్య సభ్యురాలుగా కాశబోయిన స్వరూప పనిచేస్తున్నప్పుడు ఆమెపై రెండు లక్షల రివార్డు ఉందని గతంలో పోలీసులు ప్రకటించారు. దీనికి సంబంధించి ఆమె కుటుంబ సభ్యులు ఎవరైనా ఉన్నారనే వివరాలు తెలుసుకునేందుకే ఇంటెలిజెన్స్ సీఐ మల్లికార్జున్ గౌడ్ బృందం వచ్చినట్లు సమాచారం.

## ర్కార్ ఖజానాలో డబ్బుల్లేవ్.. కానీ ఆ ఒక్క కంపెనీకే రూ.1400 కోట్ల కాంట్రాక్ట్



**హైదరాబాద్, సెప్టెంబర్ 12:**కాంగ్రెస్ సర్కార్ ఖజానాలో పైసల్లేవ్ అంటూనే సామాన్య కాంట్రాక్టర్లను పట్టించుకోకుండా బడా కాంట్రాక్టర్లను వత్తాసు పలుకుతుందని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఫైర్ అయ్యారు.అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో అండర్‌గ్రౌండ్ కేబులింగ్ కోసం రూ.1400 కోట్ల కాంట్రాక్ట్ ఒక్కటే కంపెనీకి తమను ఇచ్చారు. ఆ కంపెనీ చాలా లక్కీ కంపెనీ.. అన్ని కాంట్రాక్టులు ఆ కంపెనీకే దొరుకుతాయన్నారు. ఆ కంపెనీ బీజేపీకి కూడా డబ్బులు ఇస్తుంది.. అందుకే ఆ కంపెనీ పేరు చెప్పడం లేదన్నారు. ఆ కంపెనీ మాకైతే డబ్బులు ఇయ్యలేదు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం, రైతుల కోసం, ప్రజల కోసం అయితే సర్కార్ ఖజానాలో డబ్బుల్లేవ్.. డబ్బులేవ్ అని అంటారు..కానీ ఆ కాంట్రాక్టర్‌కు మాత్రం బరాబర్ బిల్లులు వస్తాయి.. కరెక్ట్ టైంకి డబ్బులు ఇస్తారని ఫైర్ అయ్యారు. ఆ కంపెనీకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్ని బిల్లులు విడుదల చేశారో ≕×లో అడిగినా ఇవ్వడం లేదు.. నేను కోర్టుకు వెళ్లాను. రూ.1400 కోట్ల కాంట్రాక్ట్ ఆ ఒక్క పెద్ద కంపెనీకే ఇచ్చే బదులు చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఇవ్వొచ్చు కదా.. వాళ్లు కూడా బతకాలి కదా అని అన్నారు.

## హైదరాబాద్ ఎమ్మెల్యేలతో సిటీ డెవలప్‌మెంట్‌పై సమావేశం ఏర్పాటు చేయండి:



**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చేందుకు ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని గోషామహల్ ఎమ్మెల్యే రాజసింగ్ స్పష్టం చేశారు. శనివారం ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. హైదరాబాద్ ఎమ్మెల్యేలతో సిటీ డెవలప్‌మెంట్‌పై సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై గత ముఖ్యమంత్రిని కోరిన ఆయన సమావేశం పెట్టలేదని పెదవి విరిచారు.సిటీ డెవలప్‌మెంట్‌లో ఎమ్మెల్యేలకు బాధ్యత ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.. ఎమ్మెల్యేలకే నియోజక వర్గ సమస్యలు తెలుస్తాయని అన్నారు. గ్లోబల్ సిటీ కావాలంటే ప్రతి డివిజన్ సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందన్నారు. సిటీలో రహదారులు చాలా వరకు డ్యామేజ్ ఉన్నాయని.. డ్రైనేజ్ సరిగా లేదు వాటి మీద కూడా దృష్టి పెట్టాల్సి ఉందని తెలిపారు. బస్తీల్లో సరఫరా అయ్యే మంచి నీటిలో డ్రైనేజ్ వాటర్ కలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.హైదరాబాద్ మూడు కార్పొరేషన్లు చేస్తున్నారని.. కానీ మంచి డెవలప్‌మెంట్ కావల్సి ఉందని పేర్కొన్నారు. ఈ మూడు కార్పొరేషన్లపై చర్చ జరగాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు ఏళ్ళు పూర్తయిందని.. ఇంకా 15 నెలల సమయం ఉందని గుర్తు చేశారు. ఈ 15 నెలల్లో మూసీ డెవలప్‌మెంట్ అవుతుందా..? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఈ వర్క్ నిదానంగా జరుగుతుందని అన్నారు. నగరంలో దోమల బెడద విపరీతంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.20 శాతం ప్రాపర్టీ టాక్స్ పెంచి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాయంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలకు విలువ ఉందో? లేదో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. గతంలో ఓ ఎమ్మెల్యే మీడియా ముందే అధికారులు విలువ ఇవ్వడం లేదని చెప్పారని గుర్తు చేశారు. అధికారులను రిక్వెస్ట్ చేసినా స్పందించడం లేదని ఎమ్మెల్యే రాజా సింగ్ వాపోయారు. పని చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హైదరాబాద్ గ్లోబల్ సిటీ కావాలని చాలా ఏళ్లుగా ప్రజలు కోరుతున్నారని చెప్పారు. ప్రతి సారి గ్లోబల్ సిటీ అవుతుందని అంటున్నారు కానీ అది పేపర్ల వరకే పరిమితం అవుతుందని అసహనం వ్యక్తం చేశారు. తన కల హైదరాబాద్ మంచి గ్లోబల్ సిటీ కావాలని చెప్పుకొచ్చారు. తమతో భేటీ అయి సలహాలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రాజాసింగ్ కోరారు.

## బీఆర్ఎస్ నేతల భూ దందాల భాగోతం మొత్తం బయటపెడతాం



**హైదరాబాద్, సెప్టెంబర్12:** 22ఏ సమస్యకు బీఆర్ఎస్ నేతలే కారణమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మండిపడ్డారు. ఈ 22ఏ పై అసెంబ్లీలో మాట్లాడతానని అన్నారు. శనివారం అసెంబ్లీ వద్ద విలేకర్లతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. బీఆర్ఎస్ నేతల భూదందాల భాగోతం మొత్తం బయటపెడతామని తెలిపారు. వాళ్ల హయాంలోనే ప్రభుత్వ భూముల్లో వెంచర్స్ చేశారని విమర్శించారు. వాటిని నిషేధిత జాబితాలో పెట్టాలని కోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు.భూబకాసురులు మేం కాదని.. గత పదేళ్ల నాయకులే దోచుకున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ నిప్పులు చెరిగారు. 22ఏ పై విపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని ఆరోపించారు. ఈ 22ఏలో కోటి16 లక్షల ఎకరాలు ఉన్నాయనేది అబద్ధమని స్పష్టం చేశారు. 40 ఏళ్లుగా జరిగిన తప్పుల వల్లే నిషేధిత జాబితాలో భూములు ఉన్నాయని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ వివరించారు.

## అప్రకటిత విద్యుత్ కోతలపై రైతుల ధర్నా.. సబ్‌స్టేషన్ ముట్టడి

**మహబూబ్ నగర్ :** అప్రకటిత విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆరోపిస్తూ వనపర్తి మండలం నాచహల్లి క్రిష్ణగిరి, పెద్దగూడెం తండా, సవాయిగూడెం గ్రామాలకు చెందిన రైతులు శనివారం సబ్‌స్టేషన్ సమీపంలో ఆందోళనకు దిగారు. వనపర్తి--పెబ్బేరు ప్రధాన రహదారిపై బైఠాయించి విద్యుత్ శాఖకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ అక్కడికి చేరుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. అయితే డీఈతో మాట్లాడించాలని రైతులు పట్టుబట్టారు. రైతులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రైతులకు 13 గంటల పాటు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోందని, అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. . చేశారు. ఈ ఆందోళనలో రైతులతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కే మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షులు రఘువరన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ధర్మనాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ దేగ మహేష్ రెడ్డి, నాయకులు రవి ప్రకాష్ రెడ్డి, నారాయణ నాయక్, శంకర్ నాయక్, టికె నాయక్, సర్పంచ్ పద్మ వెంకటయ్య, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, మహేష్, అంజి, రూప్ల నాయక్, గోవిందు నాయక్,శివ,ఆనంద్, తులసి రామకృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు .

## బీఆర్ఎస్ నేతలపై కేసులు.. మరి మిస్ ఇంగ్లాండ్ వ్యవహారం ఏమైంది?



**హైదరాబాద్ :**అసెంబ్లీ ప్రాంగణంలో ఇటీవల జరిగిన గందరగోళం నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలపై లైంగిక వేధింపుల కేసు లు నమోదు చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ కేసులను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటామని చెప్పారు. అయితే హైదరాబాద్‌లో జరిగిన మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలపై ఏం చర్యలు తీసుకున్నారని రాష్ట్ర డీజీపీని ప్రశ్నించారు."ఈ చెత్త కేసును మేం కోర్టుల్లో ఎదుర్కొంటాం. కానీ హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సమయంలో మిస్ ఇంగ్లాండ్‌తో అభ్యంతరకరంగా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులపై ఆమె చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు ఏమయ్యాయి?" అని కేటీఆర్ ప్రశ్నించారు. నిందితులను తెలంగాణ పోలీసులు ఇంకా కాపాడుతున్నారా? దీనిపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వద్ద సమాధానం ఉందా? అని నిలదీశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.అసెంబ్లీ గేటు ముందు జరిగిన గందరగోళం నేపథ్యంలో ముఖ్యమంత్రి తన పోలీసులతో బీఆర్ఎస్ నేతలపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేయించడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని కేటీఆర్ ఆరోపించారు. 2025లో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించింది. ఈ పోటీలపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో ఉన్న సమయంలో ధనవంతులైన పురుష స్పాన్సర్లను అలరించాలంటూ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై ఆరోపించారు. "మేం పోటీలకు వచ్చామో, దేనికి వచ్చామో అర్థం కాలేదు. ఇవేం పోటీలు?" అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు.తనకు ఎదురైన అసౌకర్యంతో మిస్ వరల్డ్ 2025 పోటీల నుంచి మ్యాగీ అర్ధాంతరంగా వైదొలిగి ఇంగ్లాండ్‌కు వెళ్లిపోయారు. స్వదేశానికి చేరుకున్న తర్వాత ఆమె చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో రాజకీయ దుమారానికి దారితీశాయి. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. మ్యాగీ ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం సైతం సీనియర్ ఐపీఎస్ అధికారి నేతృత్వంలో విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామాలపై కేటీఆర్ ప్రశ్నలు సంధించారు.

## హాట్ కేకుల్లా అమ్ముడైన టిక్కెట్లు.. ఆ ముగ్గురు దిగితే 300ం స్కోర్ గ్యారెంటీ..!




ఈ నెల 22న జపాన్‌లోని సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్‌లో భారత్, జపాన్ పురుషుల క్రికెట్ జట్ల మధ్య ఏకైక టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ ఉభయ దేశాల క్రికెట్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది. ఎందుకంటే, ఇరు జట్లు అంతర్జాతీయ క్రికెట్ వేదికపై ముఖాముఖిగా తలపడటం ఇదే తొలిసారి. ఈ చారిత్రాత్మక టి20 మ్యాచ్‌కు సంబంధించిన అన్ని ఎంట్రీ టికెట్లు పూర్తిగా అమ్ముడైపోయినట్లు జపాన్ క్రికెట్ అసోసియేషన్ అధికారికంగా ప్రకటించింది. ఈ అనూహ్య స్పందన అంతర్జాతీయ క్రీడా ప్రపంచాన్ని ఎంతగానో ఆశ్చర్యపరిచింది. ఈ మ్యాచ్‌కు ఎనలేని ఆదరణ.. జపాన్‌లో సాంప్రదాయికంగా బేస్ బాల్, ఫుట్ బాల్ క్రీడలకు అత్యంత ప్రజాదరణ ఉంటుంది. అలాంటి దేశంలో ఒక క్రికెట్ మ్యాచ్‌కు ఈ స్థాయిలో ప్రేక్షక ఆదరణ లభించి, టికెట్లు క్షణాల్లో అమ్ముడైపోవడం నిజంగా అసాధారణ పరిణామం. ఇది జపాన్‌లో క్రికెట్ పట్ల పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనం. భారత జట్టు ప్రపంచంలోనే అగ్రశ్రేణి క్రికెట్ శక్తిగా వెలుగొందుతున్న నేపథ్యంలో, వారి ఆటను ప్రత్యక్షంగా వీక్షించేందుకు జపాన్ ప్రజలు, అలాగే అక్కడ నివసిస్తున్న ప్రవాస భారతీయులు తీవ్ర ఉత్సాహం చూపించారు. తమ స్వదేశీ జట్టు ప్రపంచ ఛాంపియన్ జట్టుతో తలపడటాన్ని చూడాలనే ఆకాంక్ష కూడా టికెట్ల విక్రయాలకు ఊపునిచ్చింది. ఈ ప్రత్యేక అంతర్జాతీయ టి20 మ్యాచ్‌ను భారత్, జపాన్ దేశాల మధ్య 75 ఏళ్ల చారిత్రాత్మక దౌత్య సంబంధాల మైత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్నారు. స్పోర్ట్స్ 75 కార్యక్రమంలో భాగంగా సుజుకి కప్ పేరుతో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఇరు దేశాల ప్రభుత్వాలు, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ), అలాగే జపాన్ క్రికెట్ అసోసియేషన్ ఉమ్మడి కృషితో ఈ చారిత్రాత్మక మ్యాచ్ ఏర్పాటైంది. ఇది కేవలం ఒక క్రీడా పోటీ మాత్రమే కాకుండా, ఇరు దేశాల మధ్య సాంస్కృతిక, దౌత్య సంబంధాలను పెంపొందించే ఒక వేదికగా కూడా నిలుస్తుంది. టార్గెట్ 330 పరుగులు..ఈ మ్యాచ్‌లో పసికూనైనా జపాన్ జట్టుపై టీమ్ ఇండియా బలమైన జట్టుతో బరిలోకి దిగితే మాత్రం 300 స్కోరు రికార్డు బద్దలవడం ఖాయమని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఎన్నాళ్ల నుంచో వేచి చూస్తున్న 300 స్కోరు రికార్డును టీమ్ ఇండియా అధిగమించాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఒకవేళ జపాన్‌తో జరిగే ఈ మ్యాచ్‌లో వైభవ్, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ వంటి ఆటగాళ్లతో కూడిన జట్టును బరిలోకి దింపితే 300 స్కోరు దాటడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మ్యాచ్ కేవలం క్రీడా ప్రపంచంలోనే కాకుండా, దౌత్య రంగం లోనూ ప్రభావం చూపగలదని ఆశిస్తున్నారు.




## భారత్-ఆఫ్ఘన్ టీ20 పోరు కోసం పక్కా ప్లాన్

ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న టీ20 సిరీస్ కోసం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో టీమిండియా తీవ్రంగా శ్రమిస్తోంది. గాయం నుంచి కోలుకుని జట్టులోకి తిరిగి వచ్చిన స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా నెట్స్‌లో ఫుల్ జోష్?లో కనిపించాడు. తన బౌలింగ్ స్పీడుతో యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీకి చుక్కలు చూపించి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇంగ్లాండ్ పర్యటనలో భాగంగా గాయపడిన జస్ప్రీత్ బుమ్రా, నేషనల్ క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్ సాధించి నేరుగా జట్టుతో చేరాడు. ఢిల్లీ వేదికగా జరిగిన తొలి ప్రాక్టీస్ సెషన్‌లో బుమ్రా తన పూర్తి రన్-అప్‌తో బౌలింగ్ చేసి సత్తా చాటాడు. పదునైన యార్కర్లు, మెరుపు వేగంతో విసిరిన బంతులు బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాయి. శ్రేయాస్ అయ్యర్, సంజు శాంసన్ వంటి సీనియర్లతో పాటు యువ ఆటగాళ్లు కూడా బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కోవడానికి తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది.

ఈ ప్రాక్టీస్ సెషన్‌లో అందరి కళ్లు యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపైనే నిలిచాయి. మిగతా బౌలర్లైన అర్షదీప్ సింగ్, శివమ్ దూబేల బౌలింగ్‌లో వైభవ్ తనదైన శైలిలో షాట్లు ఆడి ఎంతో ఉత్సాహంగా కనిపించాడు. కానీ, జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌కు దిగగానే పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. బుమ్రా కచ్చితమైన లైన్ అండ్ లెంత్ బంతులు, అంతుచిక్కని యార్కర్లతో వైభవ్‌కు అంతర్జాతీయ క్రికెట్ అసలైన రూపం ఎలా ఉంటుందో రుచి చూపించాడు. ఈ యువ బ్యాటర్ బుమ్రా ధాటికి ఇబ్బంది పడటం నెట్స్‌లో అత్యంత ఆసక్తికర ఘట్టంగా నిలిచింది. నితీష్ రెడ్డితో పాటు విజృంభిస్తున్న పేస్ విభాగంబుమ్రా ఒక్కడే కాకుండా ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి కూడా తన పూర్తి వేగంతో బౌలింగ్ చేసి ఆకట్టుకున్నాడు. తన రన్-అప్‌తో పరుగెత్తుకుంటూ వచ్చి ఇషాన్ కిషన్ లాంటి బ్యాటర్లకు షార్ట్ పిచ్ బంతులను సంధించాడు. నితీష్ రెడ్డి చూపుతున్న ఈ

## టీమిండియాతో తలపడే జట్లు ఇవే..?

పతకం వైపు భారత జట్టు ప్రయాణం ఎలా ఉండబోతోంది? ఆసియా గేమ్స్ షెడ్యూల్ విడుదల కావడంతో ఈ విషయం ఇప్పుడు వెల్లడైంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) సెప్టెంబర్ 7వ తేదీ సోమవారం నాడు ఆసియా క్రీడల క్రికెట్ ఈవెంట్ల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మొదట మహిళల క్రికెట్, ఆ తర్వాత పురుషుల క్రికెట్ ఆడతారు. ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19న ప్రారంభం కానున్నప్పటికీ, భారత జట్టు ఆతిథ్య జపాన్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ సెప్టెంబర్ 18న సాయంత్రం 5:30 గంటలకు (×ూ) జరుగుతుంది. ఆ తర్వాత, సెప్టెంబర్ 20న రెండు సెమీఫైనల్స్ జరుగుతాయి. సెప్టెంబర్ 22న కాంస్య పతకం కోసం మ్యాచ్, ఆ తర్వాత స్వర్ణ పతకం కోసం ఫైనల్ జరుగుతుంది. పురుషుల క్రికెట్ షెడ్యూల్..

పురుషుల క్రికెట్ విషయానికి వస్తే, దీనిని



ఆసియా గేమ్స్ షెడ్యూల్ వచ్చేసిందిగా..

ఆసియా గేమ్స్ 2026 సెప్టెంబర్ 19న జపాన్‌లో ప్రారంభం కానున్నాయి. ఈసారి, ఈ క్రీడలు జపాన్‌లోని ఐచి-నగోయాలో జరుగుతున్నాయి. ముఖ్యంగా, ఆసియా క్రీడలలో క్రికెట్‌ను మరోసారి చేర్చిన సంగతి తెలిసిందే. చైనాలో జరిగిన గత క్రీడలలో క్రికెట్‌ను మొదటిసారిగా చేర్చారు. పురుషుల, మహిళల విభాగాలలో భారత్ స్వర్ణ పతకాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు, భారత జట్టు మరోసారి స్వర్ణం గెలవాలని లక్ష్యంగా బరిలోకి దిగనుంది. అయితే, స్వర్ణ క్రికెట్ మ్యాచ్‌లు సెప్టెంబర్ 17న మొదలవుతాయి. ఎనిమిది జట్లతో మహిళల క్రికెట్ సెప్టెంబర్ 17 నుంచి 22 వరకు జరగనుండగా, 10 జట్లతో పురుషుల క్రికెట్ సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 3 వరకు జరుగుతుంది. జపాన్‌తో తలపడనున్న భారత మహిళల జట్టు..భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు రెండు ఈవెంట్లలోనూ నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు ప్రవేశించాయి. మహిళల ఈవెంట్ నేరుగా క్వార్టర్ ఫైనల్ రౌండ్‌తో ప్రారంభమవుతుంది. నాలుగో క్వార్టర్ ఫైనల్‌లో రెండు భాగాలుగా విభజించారు. మొదటగా, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్, జపాన్, హాంగ్ కాంగ్, మలేషియా, ఒమన్ జట్లు పాల్గొనే గ్రూప్ దశ మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ గ్రూప్ దశ మ్యాచ్‌లు సెప్టెంబర్ 24 నుంచి 26 తేదీల మధ్య నిర్వహించబడతాయి. ఆ తర్వాత, సెప్టెంబర్ 28న క్వార్టర్-ఫైనల్స్ ప్రారంభమవుతాయి. ఈ రౌండ్‌లో భారత జట్టు బరిలోకి దిగనుంది. అయితే, గ్రూప్ దశ ముగిసిన తర్వాతే భారత్ ఏ జట్లతో తలపడుతుందో తెలుస్తుంది.

## బంగారం ధరల్లో ఊహించని మార్పు





బంగారం, వెండి ధరలు మళ్లీ యూటర్న్ తీసుకున్నాయి. వినియోగదారులకు ఊహించని విధంగా షాకిస్తున్నాయి. రోజురోజుకు తీపి కబురు చెబుతూ భారీగా దిగి వచ్చిన ధరలు.. ఒక్కసారిగా ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం, వెండి ధరలు ఎప్పుడు పెరుగుతాయో.. ఎప్పుడు తగ్గుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. నిన్న ఒక్క రోజే ధరలు భారీ స్థాయిలో పెరగడం కొనుగోలు దారుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. తులంపై సుమారు 3 వేల రూపాయలకుపైగా పెరిగింది. అదే విధంగా వెండిపై స్వల్పంగా పెరిగింది. తాజాగా సెప్టెంబర్ 4వ తేదీన 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద కొనసాగుతున్నాయి. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,510 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,560 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,670 వద్ద ట్రేడవుతోంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,20,110 వద్ద ట్రేడవుతోంది. ఇక వెండి ధరల విషయానికొస్తే.. రూ.2.50 లక్షల వద్ద కొనసాగుతోంది. అయితే బంగారం కంటే వెండి కొంత ఊరటనిస్తోంది. ధరలలో పెద్దగా ప్రభావం చూపడం లేదు.

## కస్టమర్లకు గుడ్‌న్యూస్.. ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ ఎప్పటి నుంచో తెలుసా..




ఫ్లిప్‌కార్ట్ సంవత్సరంలో అతిపెద్ద పండుగ సేల్ అయిన 'బిగ్ బిలియన్ డేస్' అతి త్వరలోనే రావచ్చు. సోషల్ మీడియాలో వినిపిస్తున్న లీకుల ప్రకారం, ఈ-కామర్స్ దిగ్గజం వచ్చే నెలలో తన వార్షిక 'బిగ్ బిలియన్ డేస్' సేల్‌ను నిర్వహించనుంది. పండుగ సీజన్‌కు ముందు స్మార్ట్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, ఇతర ఉత్పత్తులపై కొనుగోలుదారులు గణనీయమైన తగ్గింపులను పొందే అవకాశం ఉంటుంది. గత సంవత్సరాల మాదిరిగానే, ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులు కూడా ఇతర వినియోగదారుల కంటే ఒక రోజు ముందుగా ఈ సేల్‌ను పొందే అవకాశం ఉంది. ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ తేదీ లీక్.. ఫ్లిప్‌కార్ట్ మొబైల్ యాప్‌కు సంబంధించినదని భావిస్తున్న ఒక స్క్రీన్‌షాట్‌ను షేర్ చేశారు. ఆ ల్యాండింగ్ పేజీలో ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ 2026కు సంబంధించిన టీజర్ కనిపిస్తోంది. ఈ సేల్ భారతదేశంలో అక్టోబర్ 9న ప్రారంభమవుతుందని ఇందులో ఉంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులు అక్టోబర్ 8వ తేదీ నుండి ముందస్తు యాక్సెస్‌ను పొందవచ్చు. షేర్ చేసిన ఇమేజ్ ప్రకారం.. అర్హత కలిగిన యాక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్ కార్డులతో చెల్లింపులు చేసినప్పుడు వినియోగదారులు 10 శాతం వరకు తక్షణ డిస్కౌంట్‌ను పొందవచ్చని కూడా ఉంది. అయితే, ఈ సేల్ సమయంలో అవసరమైన లావాదేవీ మొత్తం, గరిష్ట డిస్కౌంట్ పరిమితి, వర్తించే చెల్లుబాటు అయ్యే కార్డ్ రకాలకు సంబంధించిన వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. విషయం ఏమిటంటే, ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ 2025 సేల్ సెప్టెంబర్ 23న ప్రారంభమైంది. ప్లస్, బ్లాక్ మెంబర్లకు 24 గంటల ముందస్తు యాక్సెస్ లభించింది. ఆ సమయంలో ఫ్లిప్‌కార్ట్ ఆపిల్, శాంసంగ్, మోటరోలా స్మార్ట్‌ఫోన్‌లతో పాటు పీసీలు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్స్‌పై భారీ డిస్కౌంట్లను అందించింది. కొనుగోలుదారులు స్టీల్త్ డీల్స్, పరిమిత-కాల ఆఫర్లు, రష్-అవర్ డీల్స్ ద్వారా ప్రయోజనం పొందారు. యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ కార్డ్ హోల్డర్లకు కూడా ఎంపిక చేసిన ఉత్పత్తులపై 10 శాతం తక్షణ డిస్కౌంట్ అందించింది. ఈ వివరాలను ఫ్లిప్‌కార్ట్ ఇంకా అధికారికంగా ధృవీకరించలేదని, అలాగే సేల్ తేదీలు, ఆఫర్‌లు మారే అవకాశం ఉందని గమనించడం ముఖ్యం. అందువల్ల బిగ్ బిలియన్ డేస్ అధికారిక షెడ్యూల్, పాల్గొనే బ్రాండ్‌లను ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ లాంఛనంగా ప్రకటించే వరకు వినియోగదారులు వేచి ఉండాలి.

## రూ.79,999కే ఓలా కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్.. ఒక్క ఛార్జ్‌తో 301 కి.మీ రేంజ్!

ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్లో తన పట్టును మరింత బలోపేతం చేసుకునేందుకు స్కూటర్‌ను భారత మార్కెట్లోకి తీసుకొచ్చింది. బడ్జెట్ ధరలో మంచి రేంజ్ అందించడమే లక్ష్యంగా ఈ స్కూటర్‌ను రూపొందించారు. ముఖ్యంగా ఓలా స్వయంగా అభివృద్ధి చేసిన బ్యాటరీ టెక్నాలజీ ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. రెండు బ్యాటరీ ఆప్షన్లు

3.1 బ్యాటరీ -- ఎక్స్-షోరూమ్ ధర రూ.79,9995.1 నెౌష్ట్ర బ్యాటరీ -- ఎక్స్-షోరూమ్ ధర రూ.99,999

3.1 నెౌష్ట్ర వెర్షన్ ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే 179 కిలోమీటర్ల వరకు ×ణజ రేంజ్ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఈ వేరియంట్ డెలివరీలు 2026 డిసెంబర్ నుంచి ప్రారంభం కానున్నాయి. ఇక 5.1 నెౌష్ట్ర బ్యాటరీ వెర్షన్ ఏకంగా 301 కిలోమీటర్ల వరకు ×ణజ రేంజ్ అందిస్తుందని కంపెనీ పేర్కొంది. దీని



డెలివరీలు 2027 మార్చి నుంచి ప్రారంభం కానున్నాయి. 4 నెౌ మోటార్.. 70 కి.మీ టాప్ స్పీడ్‌రెండు వేరియంట్లలోనూ 4 నెౌ పీక్ పవర్ అందించే ఎలక్ట్రిక్ మోటార్‌ను అమర్చారు. స్కూటర్ గరిష్ట వేగం 70 కి.మీ. గంటగా ఉంది. ఛార్జింగ్ విషయానికి వస్తే.. 3.1 నెౌష్ట్ర బ్యాటరీని ఇంటి ఛార్జర్‌తో 0 నుంచి 80 శాతం వరకు ఛార్జ్ చేయడానికి సుమారు 5 గంటల 42 నిమిషాలు పడుతుంది. 5.1 నెౌష్ట్ర బ్యాటరీకి ఇదే స్థాయికి చేరుకోవడానికి సుమారు 6 గంటల 16 నిమిషాలు అవసరం. ఇది కూడా చదవండి: దీబస్త్రవ్ ఝతీం: కేవలం రూ.3.50 లక్షలకే కారు.. అద్భుతమైన మైలేజీతో తక్కువ ధరల్లో టాప్ మోడల్స్ ఇవే!


బ్యాటరీ ప్రత్యేకత ఉపయోగించిన దీష్ఘుతీఫ్ బ్యాటరీ టెక్నాలజీ ఈ స్కూటర్‌లో ప్రధాన ఆకర్షణ. ఓలా తెలిపిన వివరాల ప్రకారం, 46-సిరీస్ లిథియం ఐరన్ ఫాస్ఫేట్ (ూఖీ) సెల్స్‌ను కంపెనీకి చెందిన దీఫ్వతీఎ వీటి ఉత్పత్తిని ఓలా గిగాఫ్యాక్టరీలో చేపడుతోంది. బ్యాటరీలను స్వయంగా తయారు చేయడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, అందుబాటు ధరలో ఎలక్ట్రిక్ వాహనాలను అందించాలన్నది కంపెనీ లక్ష్యంగా కనిపిస్తోంది.



# ఎన్ని సినిమాలు చేసాం అన్నది కాదు..

ఆకట్టుకోవాలని తపన పడుతుంటారు. ఛాలెంజింగ్ రోల్స్ వస్తే తమ సత్తా చాటాలని ఎప్పుడు ఎదురుచూస్తుంటారు. మరికొంతమంది గ్లామర్ రోల్స్ చేస్తూ ఆడియన్స్ ను మెప్పిస్తున్నారు. తాజాగా ఓ ముద్దుగుమ్మ వరుసగా సినిమాలు చేయడం కంటే ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేయడమే ముఖ్యం అంటుంది ఆ ముద్దుగుమ్మ. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఆమె మరెవరో కాదు ఆషికా రంగనాథ్ ఎక్కువగా కన్నడ సినిమాల్లో నటిస్తూ పాపులర్ అయ్యింది. ఆతర్వాత తెలుగు, తమిళ చిత్రాలలో కూడా కనిపించింది. ఈముద్దుగుమ్మ 1996 ఆగస్టు 5న కర్ణాటకలోని తుమకూరులో రంగనాథ్, సుధా రంగనాథ్ దంపతులకు జన్మించింది. ఈ అమ్మడికి అనూషా రంగనాథ్ అనే అక్క ఉంది, ఆమె కూడా కన్నడ చిత్రాలలో నటించి మెప్పించింది. ఆషికా ఫ్రీస్టైల్, బెల్లీ డ్యాన్స్, వెస్టర్న్ డ్యాన్స్‌లో శిక్షణ పొందింది. 2014లో క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీలో రన్నర్-అప్‌గా నిలిచింది.ఆషికా 2016లో కన్నడ చిత్రం క్రేజీ బాయ్తో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో ఈ చిన్నదాని నటనకు సైమా అవార్డ్‌లో ఉత్తమ డెబ్యూ నటిగా నామినేషన్ లభించింది. ఆ తర్వాత రాంబో 2 , రేమో, మధగజ చిత్రాలలో నటించింది. చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు.దమూరి కల్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత నాగార్జునతో నా సామిరంగ (2024)లో నటించి తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకుంది. ప్రస్తుతం ఆగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు.ఇదిలా ఉంటే తాజాగా ఆషిక చేసిన సినిమాల్లో నటించడం కంటే నాకు పాత్రలే ముఖ్యం అంటుంది. హీరోయిన్‌గా అవకాశాలు రాచాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు.వడం ఒక ఎత్తైతే వచ్చిన ప్రతి సినిమాలోనూ కొత్తగా కనిపంచాలనేదే నా కోరిక. స్టార్ హీరోల సినిమాల్లో నటించడం కంటే.. తన ప్రాధాన్యం ఉన్న పాత్రల్లో మెరవడం ముఖ్యం అంటూ చెప్పుకొచ్చింది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు పంచుకుంటూ అభిమానులను అలరిస్తుంది ఈ చిన్నది.

చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు.హీరోయిన్స్ చాలా మంది తమ నటనతో ప్రేక్షకులను



# ఒకే ఒక్క సినిమాతో ఆకట్టుకుంది.. కట్ చేస్తే కనిపించకుండాపోయింది

చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు. అలాగే పైన కనిపిస్తున్న హీరోయిన్ కూడా.. ఆమె ఎవరో గుర్తుపట్టారా.?ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్ళ మనసు దోచేసింది. అందం అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. అంతే కాదు కొన్ని వివాదాల్లోనూ ఇరుక్కుంది ఈ భామ. ఇంతకూ ఆ చిన్నది ఎవరో కనిపెట్టారా.? సోషల్ మీడియాలో తన అందాలతో కుర్రకారును కవ్విస్తున్న ఆ చిన్నది ఎవరో కాదు.. తెలుగులో ఒకే ఒక్క సినిమా చేసి పాపులర్ అయ్యింది.. ఆమె పేరు సంయుక్త హెగ్డే . యంగ్ హీరో నిఖిల్ నటించిన కిరాక్ పార్టీ అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్ళ మనసు దోచేసింది. అందం అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. అంతే కాదు కొన్ని వివాదాల్లోనూ ఇరుక్కుంది ఈ భామ. ఇంతకూ ఆ చిన్నది ఎవరో కనిపెట్టారా.? సోషల్

# యూట్యూబ్‌లో ఏశనాగుల సాంగ్ హవా..



న్యాచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఒదేల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా చిత్రం 'ది ప్యారడైజ్'. ఈ భారీ యాక్షన్ డ్రామా నుంచి ఇటీవల విడుదలైన 'ఏశనాగుల' పాటకు సోషల్ మీడియాలో విశేషమైన ఆదరణ లభిస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ అందించిన మ్యూజిక్ ఈ జానపద/మాస్ సాంగ్ విడుదలైన కొద్ది గంటల్లోనే యూట్యూబ్‌లో ఇండియా వ్యాప్తంగా నంబర్ 1 స్థానంలో ట్రెండింగ్ అవుతూ రికార్డు వ్యూస్ సాధిస్తోంది. రాక్‌స్టార్ అనిరుధ్ సంగీతం అందిస్తుండగా, ప్రముఖ రచయిత కాసర్ల శ్యామ్ అందించిన తెలంగాణ జానపద శైలి సాహిత్యం శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ప్రభా బంగారిగళ్ల, అద్దుల జంగిరెడ్డిలు పాడిన తీరు ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది..ఈ పాట యూట్యూబ్‌లో రిలీజ్ అయిన వెంటనే నెటిజన్లను, మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుని శరవేగంగా మిలియన్ల కొద్దీ వ్యూస్, లైక్స్ సంపాదిస్తూ సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ అవుతోంది. ఇప్పటికే 'దసరా' వంటి భారీ బ్లాక్‌బస్టర్ తర్వాత నాని, శ్రీకాంత్ ఒడేలా కాంబినేషన్‌లో వస్తున్న రెండవ సినిమా ఇది. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ పాటలో నాని మాస్ అండ్ రస్టిక్ అవతార్ అభిమానులను ఎంతగానో థ్రిల్ చేస్తోంది. ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్‌లో ఈ పాటలోని మాస్ బీట్స్ ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి.మొత్తానికి ఈ పాట యూట్యూబ్‌లో ట్రెండింగ్ నంబర్ 1 గా నిలిచి, 'ది పారడైజ్' సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచేసింది. ఈ చిత్రం ద్వారా నాని మరోసారి బాక్సాఫీస్ వద్ద రికార్డులను తిరగరాయడం ఖాయమని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# త్రిప్రయార్ శ్రీ రామస్వామిని దర్శించుకున్న పవన్ కల్యాణ్.

సుప్రసిద్ధ శ్రీరామ క్షేత్రం, నాలాంబలం యాత్రలో విఖ్యాతిగాంచిన క్షేత్రాల్లో ఒకటిగా పేరు పొందిన కేరళం రాష్ట్రంలోని త్రిప్రయార్ శ్రీ రామస్వామి వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. శుక్రవారం (సెప్టెంబ్ 11) సాయంత్రం ఆలయంలో విశిష్ట సేవల్లో ఒకటిగా పేరున్న దీపారాధన సేవలో పవన్ పాల్గొన్నారు. ఒక్క రోజు దీపారాధన సేవకు విరాళం అందించి, స్వయంగా దీపాలు వెలిగించి సేవలో పాల్గొన్నారు. ఆలయం ప్రధాన ద్వారం ఎదురుగా, శ్రీకృష్ణ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రధాన దీపాల్లో జ్యోతి ప్రజ్వలన గావించారు. దీపారాధనతోపాటు ఆలయ సంప్రదాయాలను అనుసరించి మీనుట్టు, వేది వజిపాడు సేవల్లోనూ పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శంఖుచక్రాలతోపాటు ధనుస్సు, హారం ధరించిన శ్రీ రామస్వామి వారి అద్భుత రూపాన్ని దర్శించి, సంధ్యాకాల అర్చనలు నిర్వహించారు. శ్రీరామ స్వామి వారితో పాటు ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీకృష్ణునికి, అయ్యప్ప స్వామకి పట్టు వస్త్రాల సమర్పించారు. అనంతరం గర్భాలయంలో మూలవిరాట్టుకి కుడివైపు ఉన్న దక్షిణా మూర్తికి, నైరుతి దిక్కున ఉన్న వినాయకుడికి, అనంతపద్మనాభ స్వామి వారి శయన రూపానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మేల్ శాంతి(ప్రధాన అర్చకులు) శ్రీ రామన్ తిరుమేని గారు పూజ అనంతరం పవన్ కళ్యాణ్ కు తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందించారు. అంతకు ముందు శ్రీరామ స్వామి క్షేత్రానికి విచ్చసిన పవన్ కళ్యాణ్ కు కొచ్చిన్ దేవస్థానం బోర్డు ఛైర్మన్, శ్రీరామ స్వామి ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ కమిషనర్, ఆలయ అడ్మినిస్ట్రేటర్, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారుర్వా నదిలో చేపలకి ఆహారం.. వేది వజిపాడు సేవకు విరాళంశ్రీరామ స్వామి వారి దర్శనానికి ముందు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి అదే ప్రాంగణంలో ఉత్తర దిక్కున ఉన్న శ్రీకృష్ణుని పవన్ కళ్యాణ్ గారు దర్శించుకున్నారు. అనంతరం మీనుట్టు (చేపలకు ఆహారం అందించడం) సేవలో పాల్గొన్నారు. తీర్వా నదికి ఆలయం అనుకుని ఉండడంతో, ఆ నదిలో చేపలకి



మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన చిత్రం రుద్రవీణ. 1988లో విడుదలైన ఈ సినిమా, ఆ సమయంలో చిరంజీవికున్న మాస్ ఇమేజ్‌కు భిన్నంగా,

# చిరంజీవి మూడు సినిమాలు రీమేక్ చేసి బ్లాక్ బస్టర్ కొట్టిన ఇద్దరు స్టార్ హీరోలు

ఒక సామాజిక అంశాన్ని ఎంచుకుని తెరకెక్కింది. కె. బాలచందర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కుల వివక్ష, అంటరానితనం, సమాజ సేవ, తండ్రీ కొడుకుల మధ్య సంఘర్షణ వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. చిరంజీవి తన సూర్యం పాత్రలో అద్భుతమైన నటన కనబరిచినా, వాణిజ్యపరంగా ఆశించిన విజయం సాధించలేకపోయింది. అయినప్పటి కీ, ఈ చిత్రం జాతీయస్థాయిలో నర్గీస్ దత్ అవార్డును గెలుచుకుంది. ఇళయరాజాకు ఉత్తమ సంగీత దర్శకుడిగా, ఎస్పీ బాలసుబ్రమణ్యానికి ఉత్తమ గాయకుడిగా జాతీయ అవార్డులు వచ్చాయి. రాష్ట్రస్థాయిలో నంది అవార్డులు కూడా దక్కాయి.రుద్రవీణ విడుదలైన అదే 1988లో, ఈ చిత్రాన్ని తమిళంలో రీమేక్ చేశారు. ఆశ్చర్యకరంగా, దర్శకుడు మళ్లీ కె. బాలచందరే. కమల్ హాసన్ ప్రధాన పాత్రలో ఉన్నాల్ ముడియుమ్ తంబి పేరుతో ఈ చిత్రం రూపొందించబడింది. తెలుగులో చిరంజీవి చేసిన సూర్యం పాత్రను తమిళంలో కమల్ హాసన్ ఉదయమూర్తిగా పోషించారు. ఈ రీమేక్ లోని మరో విశేషం ఏమిటంటే, తండ్రి పాత్రను రెండు భాషలలోనూ సీనియర్ నటుడు జెమినీ గణేశన్ పోషించారు. అలాగే, తెలుగు రుద్రవీణకు సంగీతం అందించిన ఇళయరాజానే తమిళ వెర్షన్‌కు కూడా సంగీతం అందించడం వల్ల, కథతో పాటు సంగీత ప్రపంచం కూడా తమిళంలో కొనసాగింది. ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది, కమల్ హాసన్ నటనకు మంచి గుర్తింపు లభించింది.రుద్రవీణ లాంటి క్లాస్ సినిమా తర్వాత అదే 1988లో చిరంజీవి నటించిన యముడికి మొగుడు ఒక పక్కా కమర్షియల్ బ్లాక్‌బస్టర్. ఈ చిత్రంలో చిరంజీవి కాళీ, బాలరాజు అనే ద్విపాత్రాభినయం చేశారు. యమలోకం, భూలోకం మధ్య సాగే ఈ ఫాంటసీ కథాంశం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. కైకాల సత్యనారాయణ యముడిగా, అల్లు రామలింగయ్య చిత్రగుప్తుడిగా నటించి హాస్యాన్ని పండించారు. రాజ్-కోటి అందించిన సంగీతం, వేటూరి పాటలు సినిమా విజయానికి దోహదపడ్డాయి. ఈ భారీ విజయం సాధించిన చిత్రాన్ని 1990లో తమిళంలో రజనీకాంత్ కథానాయకుడిగా అతిశయ పిరవి పేరుతో రీమేక్ చేశారు. ఎస్.పి. ముత్తుంగీతం అందించారు. తెలుగులో చిరంజీవి పోషించిన కాళీ, బాలరాజు పాత్రలను తమిళంలో రజనీకాంత్ చేశారు. తెలుగులో రాజ్-కోటి సంగీతం అందించగా, తమిళంలో ఇళయరాజా సంగీతం అందించడం ఇక్కడ గమనించదగ్గ విషయం. ఈ చిత్రంలోని కింగ్ కాంగ్ అనే మరుగుజ్జు నటుడి డ్యాన్స్ సన్నివేశం చాలా సంవత్సరాల తర్వాత ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యి, అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిపెట్టింది. అయితే, ఈ రీమేక్ రజనీకాంత్‌కు పెద్ద విజయాన్ని అందించలేకపోయింది.

# ఊహించని ట్విస్ట్.. డాన్సర్స్ అసోసియేషన్ టెంపరరీ ప్రెసిడెంట్‌గా రఘు మాస్టర్



డాన్సర్స్ అసోసియేషన్ వివాదం కీలక మలుపు తిరిగింది. రఘు మాస్టర్‌ను టెంపరరీ ప్రెసిడెంట్‌గా సభ్యులు ఎన్నుకున్నారు. ఆ తర్వాత రఘు మాస్టర్ మాట్లాడుతూ.. డాన్సర్, మాస్టర్ కాదు.. ఇక్కడ అందరూ మెంబర్స్.. మనకు యూనియన్ కావాలి.. అది ముందుకెళ్లాలి. సుమలత గారితో మాట్లాడినపుడు కూడా ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటున్నామా లేదా.. ఏం జరుగుతుందనేది మనం అందరికీ చెప్తున్నామా లేదా అనేది అడిగాను అని అన్నారు. అలాగే అందరికీ వైరల్ అయింది ఏంటంటే.. వాళ్లకు ఫెడరేషన్ సపోర్ట్ లేదనే ప్రెస్ నోట్ రిలీజ్ చేసినపుడు మీరు ఇచ్చే హామీ ఏంటి...? అని ప్రశ్నించారు రఘు. సుమలత చేసే పనులు నాకు నచ్చుతాయి.. కానీ అందరితో ఉంటూ ట్రాన్స్‌పరెంట్‌గా ఉండుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు.. ఇక్కడికి ఇన్‌ఫ్లూయెన్స్ అయి ఎవరూ రాలేదు.. ఇది మిస్ యూజ్ కాకుండా దీన్ని త్వరగా ముందుకు తీసుకెళ్లేలా నేను వచ్చాను అన్నారు. అలాగే నేను ప్రెసిడెంట్‌గా పోటీ పడుతున్నానని అనుకున్నారు కానీ అలా రాలేదు ఇక్కడికి.. నేనైనా శేఖర్ అయినా, జానీ వచ్చినా సరే ఎవరైనా యూనియన్ కోసమే పని చేయాలి.వేజెస్ ప్రాబ్లమ్‌లో మనల్ని పక్కన బెడుతున్నారు.. ఇదే

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.